# నా పయనమంతా హిందూ ధర్మం కోసమే

ఎంగిలి మెతుకులకు ఆశపడ

కేసులకు బెదరం

కేంద్ర నిధుల విడుదలపై చర్చకు సిద్ధమా?

సిద్దిపేట బీజేపీ అభ్యర్థి దూది శ్రీకాంత్‌రెడ్డి



7 లో



మనం
మెదక్ సంగారెడ్డి సిద్దిపేట
ఆదివారం | 12 | నవంబర్ | 2023 | పేజీలు : 9



# అభివృద్ధి నేత వెంటే మేమంతా

జోరందుకున్న బిఆర్ఎస్ ప్రచారం

ప్రతి ఇంటికెళ్తూ... పథకాలు వివరిస్తూ

రికార్డు మెజార్టీయే లక్ష్యమంటూ ముందుకు

8 లో





# బెదిరింపులకు బీజేపీ కార్యకర్తలు భయపడరు



- కొత్త పింఛన్‌లు రావాలంటే బిఆర్ఎస్ పోవాలె
- ప్రొసీడింగ్‌లు ఇచ్చి నిధులు ఇవ్వని బిఆర్ఎస్ నాయకులు
- నేను మాయమాటలు చెప్పను
- మరో అవకాశమిస్తే దుబ్బాకను మరింత అభివృద్ధి చేస్తా
- దుబ్బాక బీజేపీ అభ్యర్థి రఘునందన్‌రావు

దుబ్బాక/దుబ్బాక టౌన్, నవంబర్ 11, మనం న్యూస్: బెదిరిస్తే భయపడే కార్యకర్తలు బీజేపీ వారు కాదని, ఆనాడు తుపాకుల రాజ్యం ఉన్నప్పుడే నక్సలైట్లు బెదిరించినా భయపడకుండా బీజేపీ జెండాను ఎత్తుకున్న నాయకులు బీజేపీ వారని, బిఆర్ఎస్ నాయకులు ఎన్ని దౌర్జన్యాలకు దిగినా ఎదుర్కొనే సత్తా ఉందని దుబ్బాక బీజేపీ అభ్యర్థి మాధవనేని రఘునందన్‌రావు అన్నారు. శనివారం దుబ్బాక మండలంలోని పెద్దగుండవెల్లి గ్రామంలోని ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెరాస దౌర్జన్యాలకు తెరపడాలంటే బీజేపిని గెలిపిస్తేనే అది సాధ్యమవుతుందని,

మిగతా 9లో..

# బీఆర్ఎస్‌ను గద్దె దించుదాం

- భూనిర్వాసితులకు న్యాయం చేస్తాం
- పెప్పర్ స్ప్రేతో దాడి చేస్తే మతి భ్రమిస్తుందా
- సెంటిమెంట్‌కు హుస్నాబాద్ డేవలప్‌మెంట్‌కు సిద్దిపేటనా
- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పొన్నం ప్రభాకర్ గౌడ్

3 లో



# బొమ్మ వెంకన్న కొడుకుగా వచ్చాను ఆశీర్వదించండి

- రూపాయి ఖర్చు లేకుండా ఉచిత వైద్యం
- భార్యభర్తలిద్దరికీ పెన్షన్
- మనుషులను చంపే సంపాదన మనకేందుకు
- బీజేపీకి ఒక్క అవకాశమివ్వండి
- బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి



హుస్నాబాద్,నవంబర్ 11,(మనం న్యూస్): ఈ ప్రాంతానికి సుపరిచితుడు మా నాన్న బొమ్మ వెంకన్న అని ఆయన కొడుకుగా మీ ముందుకు ఎమ్మెల్యే అభ్యర్థిగా వచ్చాను ఒక్కసారి ఆశీర్వదించి నన్ను గెలిపించాలని బిజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి అన్నారు. మండలంలోని

మిగతా 2లో..

# బొమ్మ వెంకన్న కొడుకుగా వచ్చాను ఆశీర్వదించండి




మొదటి పేజీ తరువాయి..


నాగారం, మడద, మహ్మాదాపూర్, రాములపల్లి గ్రామాల్లో శనివారం ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బొమ్మ శ్రీరామ్‌కు గ్రామ ప్రజలు మంగళహారతులతో ఘనస్వాగతం పలికారు. ఆనంతరం బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి మాట్లాడుతూ అధికారంలోకి వస్తే గ్రామాల్లోని బెల్ట్‌షాపులను తీసేస్తామన్నారు. పేదల పిల్లలకు నాణ్యమైన ఉచిత ఇంగ్లీష్ మీడియం విద్యను అందిస్తామని ఆయన పేర్కొన్నారు. ప్రతి పేద కుటుంబానికి రూపాయి ఖర్చు లేకుండా ఉచితం వైద్యం అందిచే జిమ్మేరు బీజేపీ సర్కార్‌దేనని ఆయన స్పష్టం చేసారు. బెల్ట్‌షాపులను గ్రామాల్లో పూర్తిగా నివారిస్తామని, మనుషులను చంపే సంపాదన మనకు అవసరమా అంటూ ఆయన ప్రశ్నించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అండతో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు నిర్మించే బాధ్యత తమదన్నారు. తమ యావ, తమ చూపు పేదవాళ్ళ వైపేనని ఆయన తేల్చి చెప్పారు. ఈ కురుక్షేత్రంలో కౌరవుల పై విజయం మనదేనని, ప్రజలు ధర్మం వైపే ఉంటారని ఆయన పేర్కొన్నారు. గ్రామాల్లో కోతుల బాధను తొలగించడానికి చర్యలు చేపడుతామని ఆయన హామీ ఇచ్చారు. నేను బొమ్మ వెంకన్న తనయుడిని బొమ్మ శ్రీరామ్‌ని అని బీజేపీ పార్టీ నుండి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నాను అన్నారు. గతంలో కాంగ్రెస్, టీడీపీ, బీఆర్ఎస్‌లకు అవకాశమిచ్చారు ఈ సారి బీజేపీకి అవకాశమివ్వాలని ఆయన కోరారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఉందని రాష్ట్రంలో కూడా బీజేపీ అధికారంలోకి వస్తే అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు.నియంతృత్వ కుటుంబ పాలనకు చరమగీతం పాడుతామన్నారు. మన కొడుకులకు, బిడ్డలకు ఉద్యోగాలు రావాలంటే బీజేపీ అధికారంలోకి రావాల్సిందేనని అన్నారు. పరీక్షలు కూడా సరిగా నిర్వహించలేని బీఆర్ఎస్ సర్కార్‌ను సాగనంపాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజేపి మండల అధ్యక్షుడు విద్యాసాగర్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులున్నారు.



# బీఆర్ఎస్‌ను గద్దె దించుదాం



హుస్నాబాద్,నవంబర్ 11,(మనం న్యూస్): ప్రజలను అరిగోస పెడుతున్న బీఆర్ఎస్ సర్కార్‌ను గద్దె దించుదామని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు. మండలంలోని పోతారం(ఎస్), మాలపల్లి, నాగారం, వంగరామయ్యపల్లి, బల్లునాయక్ తండా, మీర్జాపూర్, జిల్లెలగడ్డ, మడద, రాములపల్లి, మహ్మామదపూర్, ఉమ్మాపూర్, గాంధీనగర్, తోటపల్లి గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నెలలోపు గౌరవెల్లి ప్రాజెక్టు భూనిర్వాసితులకు సరైన న్యాయం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. గౌరవెల్లి భూనిర్వాసితులకు సరైన న్యాయం జరగలేదని, ఉద్యమాలు చేస్తే ఆడ, మగ అని తేడా లేకుండా వందలాది మంది పోలీసులతో దాడి చేపించారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేసారు. అధికారంలోకి వచ్చి పదేళ్ళు గడుస్తున్న గౌరవెల్లి, గండిపల్లి ప్రాజెక్టులను పూర్తి చేయకపోవడం సిగ్గుచేటన్నారు. స్థానిక ఎమ్మెల్యే అసమర్థత వల్లనే ప్రాజెక్టు జాప్యం అయ్యిందన్నారు. సెంటిమెంట్‌కు హుస్నాబాద్ డెవలప్‌మెంట్‌కు మాత్రం సిద్దిపేటనా అంటూ ఆయన ప్రశ్నించారు. పెప్పర్ స్ప్రే కొట్టింది కళ్ళకు అయితే మెదడు పని చేయడం లేదంటున్నారు. బిడ్డా. సతీశ్ జాగ్రత్తగా మాట్లాడు అంటున్నారు. కారు పని అయిపోయింది..కారు టైర్ పంచర్ అయ్యిందన్నారు. పెప్పర్ స్ప్రేతో దాడి చేస్తే మతి భ్రమిస్తుందా అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను కచ్చితంగా అమలు చేస్తామని ఆయన తెలిపారు. కేసీఆర్ నియంతృత్వ పాలనకు చరమగీతం పాడుదామన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యుడు కేడం లింగమూర్తి, డిసిసి కార్యదర్శి చిత్తారి రవీందర్, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, మండల అధ్యక్షుడు బంక చందు, నాయకులు అక్కు శ్రీనివాస్, వెన్న రాజు, ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులున్నారు.



# రఘునందన్ రావు మాయమాటలు నమ్మి మోసపోవద్దు

## -బిఆర్ఎస్‌తోనే దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధి

దౌల్తాబాద్, నవంబర్ 11, మనం న్యూస్: బీజేపి ఎమ్మెల్యే రఘునందన్‌రావు మాయమాటలతో గద్దెనెక్కాడని, అధికారంలోకి వచ్చిన నాటి నుండి యువతను పట్టించుకోవడం లేదని దౌల్తాబాద్ మండల పరిధి పోసాన్‌పల్లి గ్రామానికి చెందిన సుమారు 15 మంది బీజేపి కార్యకర్తలు బిజేపిని విడిచి బిఆర్ఎస్‌లో శనివారం మండల యూత్ నాయకులు సయ్యద్ ఖలీలొద్దీన్ ఆధ్వర్యంలో చేరారు. వారి వెంట మలేలశం, అబ్రమైన పరశురాములు, నవీన్, గణేష్, స్వామి, ప్రశాంత్, రాకేష్, నవీన్ తదితరులు చేరారు. ఈ కార్యక్రమంలో ముత్యంగారి స్వామి, గొల్ల శేఖర్, రాజలింగం, అబ్రమైన కుమార్, నర్సింలు, రాజు, ఎల్లం, స్వామి, నాగులు, అబ్రమైన స్వామి, అబ్రమైన ఎల్లం, కరుణాకర్, అబ్రమైన నవీన్ తదితరులు పాల్గొన్నారు.

దుబ్బాక బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డికి మద్ధతుగా దౌల్తాబాద్ మండలం ముబారస్‌పూర్ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత సబ్బండ వర్గాలకు ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను అందించిన ఏకైక సీఎం కేసీఆర్ అన్నారు. కావున ప్రజలు ఈసారి ఎన్నికల్లో కొత్త ప్రభాకర్‌రెడ్డికి కారు గుర్తుపై ఓటేసి గెలిపించాలని వారు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రణం శ్రీనివాస్‌గౌడ్, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, గ్రామాధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

-మిరుదొడ్డిలో.. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిని కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని మిరుదొడ్డి గ్రామ పార్టీ అధ్యక్షులు ధర్మారం బాబు అన్నారు. శనివారం మిరుదొడ్డి గ్రామ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. ప్రతిపక్ష పార్టీల నాయకులు కేవలం వారి ఉనికిని కాపాడుకోవడం కోసమే ప్రజల ముందుకు వస్తున్నారన్నారు. రైతులకు సాగునీరు, ప్రజలకు తాగునీరు అందించిన ఘనత సీఎం కేసీఆర్‌దే అన్నారు. ప్రాజెక్టుల నిర్మాణంతో కూడవెల్లి వాగు జీవనదిలా ప్రవహిస్తుందని, దీంతో నియోజకవర్గ రైతుకు ఎంతో మేలు చేకూరుతుందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తూచ తప్పకుండా అమలు చేస్తుందన్నారు. కాబట్టి ప్రజలు ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గొట్టం రాధాకృష్ణ, బాల్‌నర్సు, సత్తు రాజిరెడ్డి, నర్సింలు, ఆంజనేయులు, ఎల్లయ్య, వెంకటయ్య, స్వామితోపాటు తదితరులు ఉన్నారు. సీఎం కేసీఆర్ చొరవతో దుబ్బాక నియోజకవర్గ ప్రజలకు సాగునీరు అందించాలనే ఉద్దేశంతో ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టడం జరిగిందని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ర్యాకం శ్రీరాములు అన్నారు. అక్బర్‌పేట భూంపల్లి మండలంలో నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాల్లో జరగని అభివృద్ధి ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ సారథ్యంలో రాష్ట్రం ఎంతగానో అభివృద్ధి చెందిందన్నారు. ప్రతిపక్ష నాయకుల మాటలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. బీజేపి, కాంగ్రెస్ నాయకుల మాయమాటలు ప్రజలు నమ్మవద్దన్నారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న పార్టీ బిఆర్ఎస్ పార్టీ అన్నారు. ప్రాజెక్టుల నిర్మాణంతో మారుమూల ప్రాంతాల్లోని కూడవెల్లి వాగు జీవనదిలా ప్రవహిస్తుండడంతో రైతులకు సాగునీరు అందడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇప్పటికే పలు గ్రామాల్లో కారు గుర్తుకే ఓటేస్తామని ఏకగ్రీవ తీర్మానాలు అందిస్తున్నారన్నారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి కొత్త ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.











# సమస్యాత్మక కేంద్రాల వద్ద భద్రత పెంచాలి

### వాహనాల తనిఖీ సమయంలో అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా ఎన్నికల పోలీస్ అబ్జర్వర్ సోనమ్ టెన్సింగ్ బూటియా

దుబ్బాక, నవంబర్ 11, మనం న్యూస్ః దుబ్బాక నియోజకవర్గ పరిధిలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని జిల్లా ఎన్నికల పోలీస్ అబ్జర్వర్ సోనమ్ టెన్సింగ్ బూటియా అన్నారు. శనివారం రోజున దుబ్బాక నియోజకవర్గ ఈవియం స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలించడం తోపాటు మున్సిపల్ పరిధిలోని చెల్లాపూర్ సమస్యాత్మక పోలింగ్ కేంద్రాన్ని ఆయన సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. స్ట్రాంగ్ రూమ్ పరిసరాల్లో సిసి కెమెరాలు పరిశీలించారు. చెక్‌పోస్టుల వద్ద విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, తనిఖీ సమయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎన్నికలను ప్రభావితం చేసే ఏ అంశమైనా ప్రజల దృష్టికి వస్తే వెంటనే తన మొబైల్ నెంబర్ 87126 67309కు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించడానికి



చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట దుబ్బాక ఎస్ఐ గంగరాజు, ఆర్ఎస్ఐ సాయిప్రసాద్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# డ్యూటీ డాక్టర్లు డుమ్మా

### పిజి విద్యార్థిచే వైద్య సేవలు

నంగునూరు, నవంబర్ 11, మనం న్యూస్ః రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో మండల కేంద్రమైన నంగునూరులో వంద పడకల ఆసుపత్రి నిర్మించి మెరుగైన వైద్య సేవలను అందుబాటులోకి తెచ్చింది. కానీ ఈ ఆసుపత్రిలో డ్యూటీ చేయాల్సిన డాక్టర్లు విధులకు హాజరు కాకపోవడంతో వైద్య సేవల కోసం వచ్చిన రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. శనివారం మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించుకొని వస్తున్న క్రమంలో కొందరు బిఆర్ఎస్ నాయకులకు, పత్రిక విలేకరిపై తేనెటీగలు దాడి చేయడంతో అస్వస్థతకు గురికావడంతో నంగునూరులోని ప్రభుత్వ ఆసుపత్రికి






తీసుకువెళ్లడంతో ఆసుపత్రిలో డ్యూటీలో ఉండాల్సిన డాక్టర్ అందుబాటులో లేకపోవడంతో అక్కడ ఉన్న పిజి వైద్య విద్యార్థితో వైద్య సేవలు అందించారు. డ్యూటీలో ఉండే వైద్యులు లేకపోవడంతో డ్యూటీలో ఉండాల్సిన డాక్టర్లు ఎందుకు రాలేదని గ్రామస్తులు ప్రశ్నించడంతో ఇద్దరు డాక్టర్లు డిప్యుటేషన్‌పై గజ్వేల్‌కు డ్యూటీపై వెళ్లారని తెలిపారు. మిగతా డాక్టర్లు ఎందుకు రాలేదని ప్రశ్నించడంతో ఎవరూ సమాధానం చెప్పలేదు. గ్రామస్తులు దీనిపై రిజిష్టర్ తనిఖీ చేయగా గత ఐదు రోజుల నుండి రిజిష్టర్‌లో సంతకాలు లేకపోవడంతో ఒక్కసారిగా గ్రామస్తులు అవాక్కయ్యారు. వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యం వహించే డాక్టర్లపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు. బిఆర్ఎస్ నాయకులకు, పత్రికా విలేకరికి తేనెటీగలు దాడి చేశాయని తెలియడంతో మాజీ ఎంపిపి జాప శ్రీకాంత్‌రెడ్డి, రాష్ట్ర ఆయిల్ ఫామ్ రైతు వెల్ఫేర్ సొసైటీ ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డి, ఏఎంసి చైర్మన్ రావుల సారయ్య, పిఎసిఎస్ చైర్మన్‌లు కోల రమేష్ గౌడ్, మహిపాల్‌రెడ్డితోపాటు పలువురు ఆసుపత్రికి చేరుకొని బాధితులను పరామర్శించారు.

# బైక్ అదుపుతప్పి ఒకరికి తీవ్ర గాయాలు

కొండపాక, నవంబర్ 11, మనం న్యూస్ః మండంలోని తిమ్మారెడ్డిపల్లి శివారులో రాజీవ్ రహదారిపై బైక్ అదుపుతప్పి ఒకరికి తీవ్ర గాయాలైన సంఘటన శనివారం చోటు చేసుకుంది. పెద్దకోడూరు గ్రామానికి చెందిన కోనేటి రాజు (30) హైదరాబాద్ వెళ్తుండగా తిమ్మారెడ్డిపల్లి శివారులో వినాయక కాలేజ్ వద్ద బైక్ అదుపుతప్పి కిందపడిపోవడంతో అతనికి స్వల్ప గాయాలయ్యాయి. వెంటనే అతని 108 అంబులెన్స్‌లో సిద్దిపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు.



# విశ్వరూప మహాసభకు తరలిన మాదిగ నాయకులు

జగదేవ్‌పూర్, నవంబర్ 11, మనం న్యూస్ః హైదరాబాద్‌లో శనివారం జరిగిన విశ్వరూప మహాసభకు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు జగదేవ్‌పూర్ మండల పరిధిలోని మునిగడప, బస్వాపూర్, దౌలాపూర్, వట్టిపల్లి, తిమ్మాపూర్, గోపాల్‌పూర్, గొల్లపల్లి, ఇటిక్యాల, పీర్లపల్లి, జగదేవ్‌పూర్ గ్రామాల మాదిగ జాతి బిడ్డలు స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి భారీగా తరలివెళ్లారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదిగ రిజర్వేషన్ ఏ, బి, సి, డి వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ కృషి చరిత్రలో ఎవరూ చేయలేరన్నారు. తన జాతి బిడ్డల కోసం తన జీవితాన్ని అనుక్షణం ప్రజల మధ్య ఉండే నాయకుడు మందకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మరాఠీ కృష్ణమూర్తి, శివదాస్, రామస్వామి, యాదగిరి, మచ్చ బాబు, కురాడపు బాబా, మచ్చ గణేష్, ప్రశాంత్, రమేష్; రవి తదితరులు పాల్గొన్నారు.





# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

ములుగు, నవంబర్ 11, మనం న్యూస్ః ములుగు మండలం తునికి బొల్లారం గ్రామంలో శనివారం మెడినోవా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి మేడ్చల్ వారి సహకారంతో రోటరీ క్లబ్ ఆఫ్ గజ్వేల్ అధ్యక్షులు బాబుగౌడ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఇందులో భాగంగా వంద మందికి వైద్య పరీక్షలు, 80 మందికి కంటి పరీక్షలు, 15 మందికి దంత పరీక్షలు చేశారు. వీరిలో 20 మందికి కంటి ఆపరేషన్ అవసరమని సూచించారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ అధ్యక్షులు బాబుగౌడ్ మాట్లాడుతూ ప్రజాసేవే లక్ష్యంగా రోటరీ క్లబ్ పని చేస్తుందని, ఇందులో భాగంగానే బొల్లారంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ వైద్య శిబిరంలో కంటి పరీక్షలు నిర్వహించుకున్న వారిలో కంటి అద్దాలు అవసరమైన వారికి రోటరీ క్లబ్ ద్వారా ఉచితంగా కంటి అద్దాలు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ నరసింహారెడ్డి, పూర్వ అధ్యక్షులు వాటర్ అండ్ శానిటేషన్ చైర్మన్ కర్ణాకర్‌రెడ్డి, పూర్వ అధ్యక్షులు నరసింహారెడ్డి, జగదీశ్వర్, బాపురెడ్డి, రోటరీ క్లబ్ సభ్యులు అంజిరెడ్డి, నరేష్ గౌడ్, లింగారెడ్డి, వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, జమీల్, మల్లేష్ యాదవ్, వెంకట్‌రెడ్డితోపాటు మెడినోవా వైద్యులు పాల్గొన్నారు.

# కారును ఢీకొట్టిన లారీ

### మహిళకు తీవ్ర గాయాలు



కొండపాక, నవంబర్ 11, మనం న్యూస్ః కుకునూరుపల్లి వద్ద రాజీవ్ రహదారిపై శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళ్తే సిద్దిపేట నుండి హైదరాబాద్ వైపు వెళ్తున్న కారును అదేవైప నుండి వెళ్తున్న లారీ వెనుక నుండి ఢీ కొట్టింది. దీంతో ముందుకు దూసుకెళ్లిన కారు రోడ్డు పక్కన కూర్చున్న బొబ్బాయి పల్లికి చెందిన కొన్నమైన కొమురవ్వ(55)ను ఢీ కొనగా రెండు కాళ్లు విరిగిపోయాయి. సమాచారం అందుకున్న 108 సిబ్బంది మహేందర్, రమేష్‌లు ఘటనా స్థలికి చేరుకొని ప్రథమ చికిత్స చేసి గజ్వేల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్ ఆసుపత్రికి తరలించారు.

# వికాస్ హై స్కూల్‌లో ఇంగ్లీష్ ఫెయిర్



సిద్దిపేట అర్బన్, నవంబర్ 11, మనం న్యూస్ః విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి ఇంగ్లీష్ ఫెయిర్ వంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడుతాయని సిద్దిపేట ఎంఈఓ యాదవరెడ్డి అన్నారు. శనివారం సిద్దిపేట అర్బన్ మండల పరిధిలోని వికాస్ హై స్కూల్‌లో నిర్వహించిన ఇంగ్లీష్ ఫెయిర్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాలలో ఇలాంటి వినూత్న కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికితీసి వారి భవిష్యత్తు ఎదుగుదలకు దోహదపడుతుందన్నారు. ఇంగ్లీష్ ఫెయిర్ కార్యక్రమంలో విద్యార్థులు చక్కగా పాల్గొని వారిలోని ఉత్తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారని అభినందించారు. ఈ కార్యక్రమంలో అల్యూమినీ ఆర్కిటెక్ కృపాసాయి, పాఠశాల ప్రిన్సిపల్ మధుమోహన్, విజయ్‌కుమార్, రోహిత్, రవి తదితరులు పాల్గొన్నారు.

# మాదిగల విశ్వరూప మహాసభకు తరలిన నాయకులు



దౌల్తాబాద్, నవంబర్ 11, మనం న్యూస్ః దౌల్తాబాద్ మండలంలోని దొమ్మాట, దౌల్తాబాద్, ముబారస్‌పూర్‌తోపాటు వివిధ గ్రామాల నుండి అధిక సంఖ్యలో హైదరాబాద్‌లో జరిగే మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయడానికి తరలిన మాదిగ మాదిగ ఉపకులాల విద్యార్థినీ విద్యర్థులు, ఎంఆర్‌పిఎస్ నాయకులు, ఉమ్మడి మెదక్ జిల్లా ఎంఎస్‌ఎఫ్ అధ్యక్షులు ఈదన్నగారి సింహాచలం మాదిగ డప్పు రాజు మాదిగ, ఎంఆర్‌పిఎస్ నాయకులు అల్వాల సాగర్ మాదిగ, బర్రోల్ల స్వామి మాదిగ, తూర్పు స్వామి మాదిగ, షేర్‌పల్లి ఏసు మాదిగ, శ్రీను మాదిగ, చంద్రం మాదిగ, కొలుపుల శివయ్య మాదిగ, దేవిగారి స్వామి మాదిగ, షేర్‌పల్లి ఎల్లం, బికండ్ల రమేష్ మాదిగ, బికండ్ల రవి మాదిగ, కొమ్ము పరశురాములు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# కుకునూరుపల్లి బిఆర్ఎస్‌లో చీలిక

## మంత్రి స్పందించకుంటే పార్టీకి భారీ నష్టం

కొండపాక, నవంబర్ 11, మనం న్యూస్ః కుకునూరుపల్లి మండల వ్యాప్తంగా బిఆర్ఎస్ నాయకులు రెండుగా విడిపోయారు. కేసీఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారంలో కొన్ని రోజులుగా దూసుకుపోయినప్పటికీ రెండు రోజుల నుండి కుకునూరుపల్లి బిఆర్ఎస్ కార్యకర్తలు, ముఖ్య నాయకుల మధ్య సయోధ్య కుదరకపోవడంతో రెండుగా విడిపోయారు. నమ్మదగిన సమాచారం ప్రకారం ముఖ్య నాయకులకు మండల ఇంచార్జ్ సమాచారం ఇవ్వడం లేదని మంత్రి దృష్టికి తీసుకుపోగా ఇంచార్జ్‌ను మంత్రి మందలించినట్లు తెలిసింది. దీన్ని దృష్టిలో ఉంచుకొని ఇంచార్జ్ కొంతమందికి క్షమాపణ చెప్పినట్లు సమాచారం. ఇంచార్జ్‌తో క్షమాపణలు చెప్పించడం పట్ల పార్టీ నాయకులు వ్యతిరేకించారు. శనివారం సమావేశమైన ముఖ్య నాయకులు కొంతమంది నాయకుల వల్ల పార్టీ అప్రతిష్టపాలవుతుందని, ఇదేవిధంగా కొనసాగితేపార్టీలో మనుగడ కొనసాగించలేమని హెచ్చరించినట్లు సమాచారం. దీనిపై మంత్రి స్పందించకుంటే పార్టీ భారీ మూల్యం చెల్లించుకోవాల్సి



వస్తుందని పలువురు భావిస్తున్నారు.

## నేతి బాలరాజుకు ఆర్యవైశ్య సంఘం సభ్యుల చేయూత



జగదేవ్‌పూర్, నవంబర్ 11, మనం న్యూస్ః జగదేవ్‌పూర్ మండల కేంద్రానికి చెందిన నేతి బాలరాజుకు బ్రెయిన్ స్ట్రోక్ వచ్చి పక్షవాతం వచ్చినందున అతని ఆరోగ్య పర్థిస్థితి మెరుగుకై, ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం మండల ఆర్యవైశ్య సంఘం సభ్యుల సహకారంతో రూ. 1, 01, 016 లు ఆర్థిక సాయం అందించారు. మండల ఆర్యవైశ్య సంఘం సభ్యులు, గజ్వేల్ ఆర్యవైశ్య యువజన విభాగం సభ్యుల తరుపున జిల్లా ఆర్యవైశ్య సభ్యుల సహకారంతో ఆర్థికసాయం అందించడం జరిగిందని, నేతి బాలరాజు వీలైనంత త్వరగా కోలుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గ సభ్యులు బుద్ధ మహేందర్, సముద్రాల హరినాథ్, బుద్ధ సత్యం, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు మడిపడిగె చంద్రశేఖర్, పట్టణ అధ్యక్షులు కుకుటపు కొండల్, యువజన విభాగం జిల్లా అధ్యక్షులు రాయకంటి చంద్రశేఖర్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## వారసత్వ రాజకీయాలకు స్వస్తి చెప్పాలి

### స్వతంత్ర అభ్యర్థి నీరుడి స్వామి



గజ్వేల్, నవంబర్ 11, మనం న్యూస్ః రాష్ట్రంలో వారసత్వ రాజకీయాలకు స్వస్తి చెప్పాలని గజ్వేల్ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి నీరుడు స్వామి అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ స్వరాష్ట్ర సాధన కోసం యువకులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయలేదు. సబ్బండ వర్గాల అభివృద్ధి కోసం స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల్లో నిలబడుతున్నానని, నియోజకవర్గ ప్రజలు సైతం గుర్తు రాగానే మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నానన్నారు. నిత్యం ప్రజల మధ్యే ఉండి ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడుతానన్నారు.

## బాధిత కుటుంబానికి బిఆర్ఎస్ నాయకుల చేయూత



జగదేవ్‌పూర్, నవంబర్ 11, మనం న్యూస్ః జగదేవ్‌పూర్ మండల కేంద్రంలోని 10వ వార్డుకు చెందిన రాగుల రామచంద్రం (25) ఇటీవల మరణించాడు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ నాయకులు బుద్ధ నాగరాజు శనివారం వారి కుటుంబాన్ని పరామర్శించి బిఆర్ఎస్ తరుపున రూ.5 వేల ఆర్థిక సాయాన్ని బుద్ధ నాగరాజు 50 కిలోల పరిసర బియ్యం అందించారు. వారి వెంట ఎంపిటిసి కొత్త కవిత శ్రీనివాస్‌రెడ్డి, రైతుబంధు గ్రామ సమన్వయ కమిటీ అధ్యక్షులు మారుతి, వెంకట్ నర్సింహారెడ్డి, వార్డు సభ్యులు కొంపెల్లి మహేష్, ముదిరాజ్ గ్రామ కమిటీ అధ్యక్షులు కొన్నమైన బాలయ్య, ఇప్ప సుధాకర్, నర్సింహులు, రాములు, యూత్ సభ్యులు ఐలయ్య, శ్రీకాంత్, సుధాకర్, శ్రీకాంత్, కర్ణాకర్, ఆనంద్, నరేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలు అమలు చేయని బిఆర్ఎస్‌ను ఓడించాలి

## మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి



చేర్యాల, నవంబర్ 11, మనం న్యూస్ః ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయని బిఆర్ఎస్ పార్టీని ఓడించాలని జనగామ కాంగ్రెస్ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. శనివారం రాంపురం, ఆకునూరు, కాశి గుడిసెలు, దొమ్మాట పలు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ నీళ్లు, నిధులు, నియామకాల నినాదంతో ఏర్పడిన తెలంగాణలో రెండవసారి అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మరోసారి మోసం చేయడానికి బిఆర్ఎస్ నాయకులు వస్తున్నారని, ప్రజలు గమనించి మోసపూరిత బిఆర్ఎస్‌ను చిత్తుగా ఓడించాలన్నారు. బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తామని ఖాళీగా ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తామని, నోటిఫికేషన్‌లు వేసి పేపర్ లీకులు చేశారన్నారు. రైతాంగానికి రైతురుణమాఫీ చేస్తామని, అర్హులైన వారికి డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, పెన్షన్‌ల మంజూరులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమరిశంచారు. ఈ ప్రాంతానికి దేవతల ద్వారా రైతుల పంట పొలాలకు సాగునీరు తెచ్చేందుకు ఎంతో కష్టపడి తపాస్‌పల్లి రిజర్వాయర్ తీసుకువస్తే ఆ నీటిని తరలించుకుపోతున్నాడని మండిపడ్డారు.

కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మూడు నెలల లోపు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు కొమ్మూరి రవి, ఉడుముల భాస్కర్‌రెడ్డి, రామగల్ల పరమేశ్వర్, ఆగంరెడ్డి, వెలగల రఘువీర్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్, జిల్లా నాయకుడు ఈరి భూమయ్య, కొమురవెల్లి, మద్దూరు, దూల్మిట్ట మండలాల కార్యదర్శులు, కుడిక్యాల బాల్‌మోహన్, జంగిలి యాదగిరి, వలబోజు నర్సింహాచారి, సీనియర్ నాయకుడు పోలోజు నర్సయ్య ఉన్నారు.

## తొగుటలో ఘనంగా ధన్వంతరి జయంతి వేడుకలు



తొగుట, నవంబర్ 11, మనం న్యూస్ః నాయిబ్రాహ్మణ కులదైవమైన ధన్వంతరి జయంతి వేడుకలను తొగుట మండల కేంద్రంలో మండల నాయిబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయిబ్రాహ్మణ సఃగం మండల అధ్యక్షులు పయ్యావుల శ్రీనివాస్ మాట్లాడుతూ ధన్వంతరి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. జిల్లా కమిటీ పిలుపు మేరకు జయంతి వేడుకలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు కర్ణాకర్, సురేష్, శంకర్, అనిల్, బాలయ్య, వెంకటేష్, హరీష్, సాయికిరణ్, సురేష్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఎన్నికల సమాచారాన్ని నేరుగా అందించవచ్చు

### పోలీస్ అబ్జర్వర్ సోనమ్ టెన్సింగ్ బూటియా



సిద్దిపేట అర్బన్, నవంబర్ 11, మనం న్యూస్ః ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి ఎన్నికలకు సంబంధించిన ఏదైనా సమాచారాన్ని తనకు అందించవచ్చని ఎన్నికల పోలీస్ అబ్జర్వర్ సోనమ్ టెన్సింగ్ బూటియా అన్నారు. ఎన్నికల సందర్భంగా ఏదైనా అవకతవకలు జరిగితే 87126 67309 నెంబర్‌కు సమాచారం అందించాలన్నారు.

## అరుణాచల గిరి ప్రదక్షిణకు ప్రత్యేక బస్సు

### ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలి



సిద్దిపేట రూరల్, నవంబర్ 11, మనం న్యూస్ః టిఎస్ ఆర్‌టిసి సిద్దిపేట డిపో నుండి ఈనెల 27న సోమవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా అరుణాచల పుణ్యక్షేత్రంలో గిరి ప్రదక్షిణకు వెళ్లే ప్రయాణికుల కోసం సూపర్‌లగ్జరీ బస్సు నడపాలని నిర్ణయించినట్లు డిపో మేనేజర్ వై. సుఖేందర్‌రెడ్డిరెడ్డి తెలిపారు. సిద్దిపేట, దుబ్బాక పరిసర ప్రాంత ప్రజల సౌకర్యార్థం ఈ బస్సు నడవనున్నట్లు నవంబర్ 25న సాయంత్రం 4 గంటలకు బయల్దేరి 26న రాత్రి 9 గంటలకు అరుణాచలం చేరుకుంటుందని తెలిపారు. అరుణాచలంతోపాటు పలు పుణ్యక్షేత్రాల దర్శనం కూడా ఉంటుందని, ఒక్కొక్కరికి రూ. 4300ల టికెట్ ఉంటుందని తెలిపారు. మరిన్ని వివరాలకు 99592 26271 నెంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

# బిఆర్ఎస్‌తోనే రాష్ట్ర అభివృద్ధి



### -కేసీఆర్‌కు హ్యాట్రిక్ విజయం అందించాలి
### -ఎఫ్‌డిసి ఛైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి



జగదేవ్‌పూర్, నవంబర్ 11, మనం న్యూస్ః సీఎం కేసీఆర్ సారథ్యంలోని బిఆర్ఎస్ పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ఎఫ్‌డిసి ఛైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని బిజి వెంకటాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు రూపేష్‌తోపాటు సుమారు 40 మంది యువకులు కాంగ్రెస్ నండి బిఆర్ఎస్ పార్టీలోకి వంటేరు ప్రతాప్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేసి రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలిపారన్నారు. మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్‌ల నిర్మాణం చేపట్టి ప్రజలకు సాగునీరు, తాగునీరు అందించారన్నారు. ప్రతి ఇంటికి గోదావరి జలాల ద్వారా స్వచ్ఛమైన తాగునీరు అందిస్తున్నారన్నారు. పేద విద్యార్థుల కోసం కేజి టు పిజి ఉచిత విద్యను అందిస్తూ విద్యార్థులను తీర్చిదిద్దుతున్న ఘనత కేసీఆర్‌దే అన్నారు. ఒకప్పటి గజ్వేల్‌కు తెలంగాణ వచ్చిన తర్వాత ప్రస్తుతం ఉన్న గజ్వేల్‌కు చాలా మార్పు వచ్చిందని, కేసీఆర్ నేతృత్వంలో గజ్వేల్ ఎంతగానో అభివృద్ధి చెందిందన్నారు. కావున ప్రజలంతా ఈ ఎన్నికల్లో కేసీఆర్‌కు మరోసారి హ్యాట్రిక్ విజయాన్ని అందించి కేసీఆర్‌గా నిలబెట్టాలని కోరారు. గజ్వేల్ పరిధిలోని క్యాసారం గ్రామంలో కౌన్సిలర్ బొల్లిపల్లి బాలమణి శ్రీనివాస్‌రెడ్డి కేసీఆర్‌కు మద్ధతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతిపక్షాలు ఎన్ని కుయుక్తులు పన్నినా ప్రజల ఆశీస్సులతో గెలిచేది కేసీఆరే అన్నారు. ఎన్ని పార్టీలు ఏకమైనా, ప్రజలకు ఎన్ని మాయమాటలు చెప్పినా ప్రజలు నమ్మే స్థితిలో లేరని, అభివృద్ధికి అడుగులు వేస్తూ కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తారన్నారు. అదేవిధంగా గజ్వేల్ మండలం గిరిపల్లి గ్రామంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బెండె మధు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రతి ఇంటికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ బిఆర్ఎస్ హయాంలో ప్రతి ఇంటికి ఏదో ఒక పథకం చేరుతుందని, ప్రభుత్వ పథకాలన్నీ ప్రజలకు లబ్ధి చేకూరుస్తున్నాయన్నారు. ప్రజలు బీజేపి, కాంగ్రెస్ నాయకుల మాయమాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బాలేశం, పిఎసిఎస్ ఛైర్మన్ ఇంద్రసేనారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు అనగట్ల శ్రీనివాస్ గౌడ్, ఎంపిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షులు కిరణ్ గౌడ్ , ఎంపిపి అమరావతి, జెడ్పిటిసి మల్లేశం, ప్యాక్స్ ఛైర్మన్ వెంకటేష్ గౌడ్, రైతుబంధు కమిటీ అధ్యక్షులు మద్ది రాజిరెడ్డి, వైస్ ఎంపిపి కృష్ణగౌడ్, మండల సమన్వయ సమితి సభ్యులు రవిందర్ రావు, చంద్రమోహన్‌రెడ్డి, వెంకట్‌నర్సింహారెడ్డి, దయాకర్‌రెడ్డి, మద్దూరి శ్రీనివాస్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, రఘుపతిరెడ్డి, నాయకులు రమేష్ గౌడ్, సర్పంచ్ జనార్ధన్‌రెడ్డి, శివకుమార్, నరేష్, శ్రీనివాస్, పార్టీ అధ్యక్షులు రమేష్, యాదగిరి, బిక్షపతి, శ్రీనివాస్, విష్ణురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రఘున్న గెలుపుతోనే అవినీతి పాలన అంతం

### దుబ్బాకలో ఎగిరేది కాషాయ జెండానే



దుబ్బాక, నవంబర్ 11, మనం న్యూస్ః ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుకగా నిలుస్తున్న మాధవనేని రఘునందన్‌రావు గెలుపుతోనే రాష్ట్రంలో అవినీతి పాలన అంతమవుతుందని కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు కిష్టమ్మగారి సుభాష్‌రెడ్డి అన్నారు. శనివారం స్థానిక 39వ బూత్‌లో బీజేపి అభ్యర్థి రఘునందన్‌రావుకు మద్ధతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుబ్బాక ప్రజలు మూడేళ్లు అవకాశమిస్తేనే బిఆర్ఎస్ పాలనను మరిపించేలా అభివృద్ధి చేసిన నాయకుడు రఘునందన్‌రావు అని, ఈసారి ఐదేళ్ల పాటు పూర్తి అవకాశమిస్తే దుబ్బాక నియోజకవర్గ సంపూర్ణ అభివృద్ధికి కృషి చేస్తాడన్నారు. ఇప్పటికే ప్రతి ఇంటి నుండి బీజేపికి మద్ధతుగా తమ సంపూర్ణ మద్ధతు ప్రకటిస్తున్నారన్నారు. ఈసారి దుబ్బాకలో ఎగిరేది కాషాయ జెండానే అన్నారు. ఈసారి జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు కమలం పువ్వు గుర్తుకు ఓటేసి రఘునందన్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీకాంత్ యాదవ్, నిహాల్ గౌడ్, చిన్న తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి డిగ్రీ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే



మెదక్, నవంబర్ 11, మనం న్యూస్ః మెదక్ పట్టణంలోని విద్యార్థి (రాయల్)డిగ్రీ కళాశాల ఫ్రెషర్స్‌డే వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. స్థానిక కె.వి.ఎస్. మినీ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఈ వేడుకల్లో కళాశాలలో నూతనంగా చేరిన విద్యార్థులకు సీనియర్లు స్వాగతం పలికారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు హోరెత్తించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్, కరస్పాండెంట్ యోగేశ్వర్, గురుచరణ్‌లు మాట్లాడుతూ విద్యార్థులు చెడు వ్యసనాలకు ఆకర్షితులు కావద్దని, కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదిగి తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీనివాస్, అనిల్, శ్రీకాంత్, భరత్, రాజు, కిషోర్, రవి, రాధిక, తనూజ, కుమారి విద్యార్థులు పాల్గొన్నారు.

## దీపావళి పండుగ శుభాకాంక్షలు

### జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్



సంగారెడ్డి, నవంబర్ 11, మనం న్యూస్ః ఇంటింటికి జగతికి వెలుగులు పంచే దీపోత్సవమైన దీపావళి పండుగ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి పండుగ మనకు సంస్కృతిని గుర్తు చేస్తుందన్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతకంగా దీపావళి జరుపుకోవడం మన సాంప్రదాయమని, చీకట్లు పారద్రోలి వెలుగులు నింపే పండుగ దీపావళి అన్నారు. ఈ దీపావళి పండుగ కొత్త వెలుగులు నింపాలని, సరికొత్త ముందడుగుకు మార్గదర్శనం కావాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ప్రజలంతా ఆనందోత్సాహాలతో పండుగను జరుపుకోవాలని, నవంబర్ 30న ఓటు హక్కు గల ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.

## తెలంగాణ అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

### సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి పూజల హరికృష్ణ



సిద్దిపేట అర్బన్, నవంబర్ 11, మనం న్యూస్ః తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని సిద్దిపేట కాంగ్రెస్ అభ్యర్థి పూజల హరికృష్ణ అన్నారు. శనివారం చిన్నకోడూరు మండలం సికింద్లాపూర్ గ్రామంలో శనివారం డిసిసి ప్రధాన కార్యదర్శి మీసంనాగరాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రజల వద్దకు వెళ్తుంటే ప్రజల నుండి అపూర్వ స్పందన లభిస్తుందన్నారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో గతంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు గడపగడపకు వివరిస్తున్నామని, కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలు ప్రజలకు వివరిస్తున్నామన్నారు. ప్రజల స్పందన చూస్తుంటే వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కావున వచ్చే ఎన్నికల్లో ప్రజలు తమ అమూల్యమైన ఓటును హస్తం గుర్తుకు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలిని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మీసం మహేందర్, వాహబ్, హర్షద్, మున్నా, అజ్మత్, ప్రతాప్, సాయి ఉన్నారు.

## అప్రమత్తంగా విధులు నిర్వహించాలి

### పోలీస్ కమీషనర్ శ్వేత




సిద్దిపేట రూరల్, నవంబర్ 11, మనం న్యూస్ః ఎన్నికల్లో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సిపి శ్వేత అన్నారు. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం విపంచి సమావేశ మందిరంలో కేంద్ర బలగాలకు స్వీట్లను పంచి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సివిల్ పోలీసులతో కలిసి సమిష్టిగా విధులు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. శాంతి యుత వాతావరణంలో పారదర్శకంగా ఎన్నికల నిర్వహణలో ముఖ్య పాత్ర వహించాలని కేంద్ర బలగాలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఏసిపి సురేందర్‌రెడ్డి, సిఐలు కృష్ణారెడ్డి, భాను ప్రకాష్, రవికుమార్, చేరాలు తదితరులు పాల్గొన్నారు.

### ఈటల రాజేందర్‌కు మద్ధతుగా బీజేపి నాయకుల ప్రచారం



గజ్వేల్, నవంబర్ 11, మనం న్యూస్ః గజ్వేల్ నియోజకవర్గ అభివృద్ధికై, కుటుంబ పాలన నిర్మూలనకై ప్రజలంతా కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో బీజేపి అభ్యర్థి ఈటల రాజేందర్‌ను గెలిపించాలని గజ్వేల్ మున్సిపల్ మాజీ ఛైర్మన్ గాడిపల్లి భాస్కర్, సీనియర్ నాయకులు జశ్వంత్‌రెడ్డి, బీజేపి జిల్లా ఉపాధ్యక్షులు మనోహర్ యాదవ్ అన్నారు. శనివారం ఈటల రాజేందర్‌కు మద్ధతుగా మున్సపల్ పరిధిలోని 03వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు బిఆర్ఎస్‌ను ఓడించి కుటుంబ పాలనకు చరమగీతం పాడాలని, బిఆర్ఎస్ అవినీతి పాలనను అంతమొందించాలంటే ఈటల రాజేందర్‌ను గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

# మీ కష్టసుఖాల్లో అండగా ఉంటా

## బిఆర్ఎస్ అభ్యర్థి చింత ప్రభాకర్

సంగారెడ్డి, నవంబర్ 11, మనం న్యూస్ః మీ కష్టసుఖాల్లో అండగా ఉంటానని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చింత ప్రభాకర్ అన్నారు. సంగారెడ్డి మండలంలోని కొత్లాపూర్, గుడితాండ, హనుమాన్ నగర్, దాసుగడ్డ తాండ, గాడిచర్ల గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని శనివారం నిర్వహించారు. చింత ప్రభాకర్‌కు డప్పుచప్పుళ్లు, మంగళహారతులతో, గజమాలతో, పూల వర్షంతో ఘన స్వాగతం పలికారు. ఆయన గ్రామాల్లో పర్యటిస్తూ అభివాదం చేస్తూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్‌తోనే సంగారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని, నేనేంటో మీకు తెలుసు, మీ ఆశీర్వాదంతో సంగారెడ్డి సేవకుడిగా పని చేస్తానన్నారు. నేను చేసిందే చెప్తా, చేయబోయేది చెప్తా... మాయమాటలు చెప్పి మాయమయ్యే వ్యక్తులకు ఓటు వేసి తర్వాత పరేషాన్ కావద్దన్నారు. మీతో ఉంటా, మీ మధ్యలో ఉంటా.. మీ కష్ట సుఖాల్లో అండగా ఉంటా.. సీఎం కేసీఆర్ పాలనలో పల్లెలు దేశానికి ఆదర్శం అన్నారు. హైదరాబాద్‌లో ఉండే నాయకుడు కావాలా, సంగారెడ్డిలో ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడు కావాలో మీరే తేల్చుకోవాలన్నారు. ప్రజలు ఆలోచించి సరైన అభ్యర్థిని ఎమ్మెల్యేగా ఎన్నుకోవాలని, నా చివరి శ్వాస వరకు మీకు తోడుగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిడిసి ఛైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, బిఆర్ఎస్ నాయకుల ముఖీమ్ తదితరులు పాల్గొన్నారు.

–పార్టీలోకి చేరికలు

బిఆర్ఎస్ యువ నాయకులు జలంధర్‌రావు ఆధ్వర్యంలో సంగారెడ్డి పట్టణంలోని 37వ వార్డుకు చెందిన జవహర్ యూత్ అధ్యక్షులు రాజేష్, ఇర్ఫాన్ కమిటీ సభ్యులు 200 మందికి పైగా బిఆర్ఎస్ అభ్యర్థి చింత



ప్రభాకర్ సమక్షంలో సంగారెడ్డి క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జవహర్ యువత అధ్యక్షుడు ఇర్ఫాన్ మాట్లాడుతూ అందుబాటులోఉండే నాయకుడు సంగారెడ్డిని అభివృద్ధి పథంలో నడిపించే నాయకుడికి మద్దతుగా మేము అందరం ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్ఎంఎస్ఐడిసి ఛైర్మన్ ఎర్రోల్ల శ్రీనివాస్, గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ నరహరిరెడ్డి, టిఎన్‌జిఓ రాష్ట్ర మాజీ అధ్యక్షులు రాజేందర్, వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ జలంధర్‌రావు తదితరులు పాల్గొన్నారు.





## మెదక్‌లో వనపర్తి రోహిత్ ప్రచారం

### బిసివై పార్టీ నుండి బరిలోకి



మెదక్, నవంబర్ 11, మనం న్యూస్ః భారత చైతన్య యువజన పార్టీ మెదక్ అభ్యర్థిగా నిలిచిన వనపర్తి రోహిత్ ఎన్నికల ప్రచారం ముమ్మరంగా సాగుతుంది. శనివారం ఏడుపాయల వన దుర్గామాతను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి దుర్గామాత ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భఃగా ఆలయ అర్చకులు పార్థివశర్మ ఆయనను సత్కరించి తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం ఆయన నాగ్సాన్‌పల్లిలో ప్రార్థనలు చేసి మెదక్ పట్టణంలోని కూరగాయల మార్కెట్, పెద్ద బజార్, జే.ఎన్. రోడ్‌లోని దుకాణదారులను ఓటు అభ్యర్థించారు. ప్రచారంలో భాగంగా ఓ టిఫిన్ సెంటర్‌లో బజ్జీలు అమ్మారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే రైతులకు, యువకులకు అండగా ఉంటానని, తనకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు.

## మెదక్ గడ్డపై ఎగిరేది బీజేపి జెండానే

### బీజేపి సీనియర్ నాయకులు ఆకుల రమేష్



మెదక్, నవంబర్ 11, మనం న్యూస్ః రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మెదక్ నియోజకవర్గంలో మెదక్ ఖిల్లాపై ఎగిరేది బీజేపి జెండాయే అని పార్టీ సీనియర్ నాయకులు ఆకుల రమేష్ ధీమా వ్యక్తం చేశారు. ఆయన శనివారం మీడియాతో మాట్లాడుతూ బీజేపి అభ్యర్థి పంజా విజయ్ కుమార్ రాజకీయాలకు రాకముందు సంఘ సేవకుడిగా ఆయన చేసిన మంచి పనులే ప్రజల్లో ఇప్పటికీ మిగిలి ఉన్నాయని, ఏ గ్రామానికి వెళ్లినా మహిళలు మంగళహారతులతో స్వాగతాలు పలుకుతున్నారన్నారు. స్థానిక ఎమ్మెల్యే నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి చేయలేదని, ఈసారి బీజేపి అధికారంలోకి రాగానే నియోజకవర్గ అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు.

## లేగదూడపై చిరుత దాడి... భయాందోళనలో గ్రామస్తులు



పాపన్నపేట, నవంబర్ 11, మనం న్యూస్ః మండల పరిధిలోని అన్నా రం శివారులో శనివారం తెల్లవారుజామున చిరుతపులి దాడి చేసి లేగ దూడను చంపేసింది. టేక్మాల్ సెక్షన్ అధికారి శ్రీనివాస్ నాయక్ కథనం ప్రకారం గ్రామానికి చెందిన మున్యా నాయక్ తన పశువులను గ్రామ చివరలో గల కొట్టంలో కట్టేశాడు. తెల్లవారుజామున చూసే సరికి లేగదూడ చనిపోయి ఉంది. అక్కడ ఉన్న పాదముద్రల ఆధారంగా చిరుతపులి దాడి చేసి దూడను చంపినట్లు గుర్తించారు. గ్రామస్తులు ఒంటరిగా అటవీ ప్రాంతంలోకి వెళ్లవద్దని, పశువుల కాపరులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## పోలింగ్ ఏర్పాట్లకు సిద్ధం కావాలి

### -జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ శరత్




సంగారెడ్డి, నవంబర్ 11, మనం న్యూస్ః పటాన్‌చెరు నియోజకవర్గ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ ఏర్పాట్లకు అధికారులు సన్నద్ధం కావాలని జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ శరత్ పటాన్‌చెరు ఆర్‌ఓకు ఆదేశించారు. శనివారం పటాన్‌చెరు రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా నామినేషన్ల స్క్రుటినీ, పోలింగ్ రోజు చేయాల్సిన ఏర్పాట్లు, ఓటర్ స్లిప్పుల పంపిణీ, అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు, పోస్టల్ బ్యాలెట్ జారీ తదితర అంశాలపై సమీక్షించి పలు సూచనలు చేశారు. నామినేషన్ల స్క్రుటినీ జాగ్రత్తగా చేయాలన్నారు. అదేవిధంగా పోలింగ్ కేంద్రం వారీగా ఓటర్ లిస్టులు సిద్ధం చేసుకోవాలని, పోస్టల్ బ్యాలెట్‌కు సంబంధించి సకాలంలో దరఖాస్తులు స్వీకరించి బ్యాలెట్ జారీ చేయాలని సూచించారు. ఈ సమీక్షలో అడిషనల్ కలెక్టర్‌క చంద్రశేఖర్, డిప్యూటీ కలెక్టర్ మహిపాల్‌రెడ్డి, ఆర్‌ఓ దేవుజా తదితరులు ఉన్నారు.


## తల్లి ఆశీస్సులు తీసుకున్న బీజేపి అభ్యర్థి పులిమామిడి రాజు



సదాశివపేట, నవంబర్ 11, మనం న్యూస్ః సంగారెడ్డి నియోజకవర్గ బీజేపి ఎమ్మెల్యే అభ్యర్థి అయిన పులిమామిడి రాజు తన మాతృమూర్తి పులిమామిడి భాగ్య మ్మను కలిసి ఆశీర్వా దం తీసుకున్నారు. ఈ సందర్భంగా పులిమామిడి రాజు తల్లి మాట్లాడుతూ ఢిల్లీకి రాజైనా తల్లికి మాత్రం కొడుకే అని ఆమె గుర్తు చేశారు. తన కొడుకు ఎమ్మెల్యేగా గెలిచి ప్రజలకు మరింత సేవ చేయాలని, ప్రజలందరూ తన కొడుకును గెలి పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపి నాయకులు కొ ళ్లాపూర్ శ్రీనివాస్, పవన్, మల్లేష్, పి. రమేష్, తిరుమల్, బం టు రవి, అంజన్న, తాలెల్మ రాము, రాగం అనిల్, నీలి శ్రీని వాస్, పిఎంఆర్ యువసేన అధ్యక్షుడు కర్చర్ల హరీష్‌కుమార్ , ఉరేష్, ఆనంద్, సాయి, ప్రవీణ్, సంగన్న, సోమ శంకర్, గుణాకర్, ఫయాజ్, చోటు పాల్గొన్నారు.

## ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలి

### దీపావళి శుభాకాంక్షలు తెలిపిన హరీష్‌రావు



సిద్దిపేట, నవంబర్ 11, మనం న్యూస్ ప్రతినిధిః సిద్దిపేట జిల్లా ప్రజల జీవితాల్లో ఈ దీపావళి పర్వదినం వెలుగులు నింపాలని మంత్రి హరీష్‌రావు ఆకాంక్షించారు. సిద్దిపేట జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాం క్షలు తెలుపుతూ ప్రతి ఒక్కరు ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని, టపాకాయలు పేల్చేటప్పుడు చిన్నపిల్లలు జాగ్రత్తలు తీసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. లక్ష్మీనారాయణుడి అనుగ్రహంతో అందరికీ శుభం కలగాలన్నారు.

## కొనసాగుతున్న తనిఖీలు

### నస్కల్ చెక్‌పోస్టు వద్ద రూ.54 వేలు స్వాధీనం



నిజాంపేట, నవంబర్ 11, మనం న్యూస్ః సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఎన్నికల అధికారుల ఆదేశాల మేరకు పోలీస్ యంత్రాంగం ముమ్మర తనికీలు చేపడుతున్నారు. నిజాంపేట మండల కేంద్రం లోని నస్కల్‌చెక్‌పోస్టు వద్ద రూ. 54 వేలను శనివారం స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి వెల్లడించారు. హైదరాబాద్‌కు చెందిన శ్రీధర్‌రెడ్డి అనే వ్యక్తి నుండి వీటిని స్వాధీనం చేసుకొని సీజ్ చేసి సంబంధిత అధికారులకు పంపించామని తెలిపారు.

## సీఎం కేసీఆర్ సభకు ఏర్పాట్లు



మెదక్, నవంబర్ 11, మనం న్యూస్ః ఈ నెల 15వ తేదీన సీఎం కేసీఆర్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మెదక్‌కు రానున్నందున పట్టణంలోని సిఎస్ఐ గ్రౌండ్‌లో సభా ప్రాంగణాన్ని బిఆర్ఎస్ మెదక్ ఇంచార్జ్ కంఠారెడ్డి తిరుపతిరెడ్డి, రాష్ట్ర నాయకులు, ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. వారి వెంట నాయకులు నందు జనార్ధన్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు సోములు, లింగారెడ్డి, రాగి అశోక్, జుతేర్, చంద్రమోహన్ గౌడ్, నయీమ్ పాల్గొన్నారు.

# నా పయనమంతా హిందూ ధర్మం కోసమే

సిద్దిపేట, నవంబర్ 11, మనం న్యూస్ ప్రతినిధిః విద్యార్థి దశలో ఏబివిపి ద్వారా ప్రారంభమైన నా ప్రతి అడుగు నేటి వరకు హిందూ ధర్మం కోసమేనని, హిందువుల్లో ఐక్యతను పెంపొందించడమే లక్ష్యంగా ప్రతీ కార్యక్రమాన్ని చేపట్టానని సిద్దిపేట బీజేపి అభ్యర్థి దూది శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. 2001లో చంద్రబాబు ఎదుటే జై తెలంగాణ అని నినదించిన మొదటి వ్యక్తిని నేను. ఆ రోజు టీఆర్ఎస్ నాయకులు ఏడున్నరన్నారు. చదువుకున్న, ఉద్యోగం చేశా, కష్టపడి ఎంతో ప్రేమతో కట్టుకున్న ఇల్లును అమ్ముకొని మరీ అసెంబ్లీ బరిలో నిలుచున్న. డబ్బు అహంకారానికి, సిద్దిపేట ఆత్మగౌరవానికి మధ్య జరుగుతున్న పోరాటమే ఈ ఎన్నిక అన్నారు. శనివారంనాడు సిద్దిపేటలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ హిందూ ధర్మ రక్షకుడిగా పేరున్న తనపై కేవలం పేదోడిననే సాకుతో డబ్బులకు అమ్ముడు పోయానంటూ బిఆర్ఎస్ చేస్తున్న ఆరోపణలను తాను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నానని, డబ్బులకు అమ్ముడు పోయినట్టు ఆరోపణలు కాదు, దమ్ముంటే నిరూపించాలి. ఇటీవల కొంతమంది అవినీతి సొమ్ముతో నిరుద్యోగులను మోసం చేసిన డబ్బుతో సేవా కార్యక్రమాల పేరుతో బీజేపిలో చేరి టికెట్ లభించకుంటే బయటకు వెళ్లి తనమీద వ్యక్తిగత విమర్శలు చేయడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నానన్నారు. అసలు నీ పోరాటం ఎవరిపైనో దమ్ముంటే చెప్పు. అసెంబ్లీముట్టడి కార్యక్రమం లో తీవ్రంగా గాయపడి చావు అంచుల వరకు వెళ్లివచ్చానని, గోసంరక్షణ కార్యక్రమాలు, హనుమాన్ జయంతి ర్యాలీలు, ఛత్రపతి ర్యాలీలు, శ్రీకృష్ణాష్టమి జన్మదిన వేడుకలను మొదలు పెట్టింది ముమ్మాటికి నేను, నా మిత్రులే అన్నారు. సిద్దిపేట కేంద్రంగా మున్సిపల్ ఎన్నికల్లో అవినీతితో సంపాదించిన కోట్లాది రూపాయలను తీసుకువచ్చి కుమ్మరించే ప్రయత్నం చేస్తే క్రాంతి కిరణ్‌ను అడ్డుకున్నందుకు అట్రాసిటీతోపాటు మరో 48 కేసులు బనాయించా రన్నారు. ఎవరెన్ని చేసినా, ఏ డ్రామాలాడినా హరీష్‌రావు అవినీతి సొమ్మును కక్కించడమే ఏకైక లక్ష్యంగా ముందుకు సాగుతున్నానన్నారు. ప్రాజెక్టుల పేరుతో బంగ్లాల పేరుతో అభివృద్ధి ముసుగులో అడ్డగోలు సంపాదించలే... ఎవరినీ బెదిరించలే... భూ కబ్జాలు చేయలే.. సెటిల్‌మెంట్‌లు అసలే చేయలే... ఉన్న ఇల్లును అమ్ముకున్నా.. ఉన్న రెండు కార్లపై ఫైనాన్స్ కూడా ఉందన్నారు. బయట ప్రచారం జరుగుతున్నట్లు నేను ఎవరికో బినామీనయితే నాపైన గానీ, నా కుటుంబ సభ్యులపై గానీ, బంధువుల పేరుపై గానీ కనీసం వంద గజాల స్థలాన్ని చూపించే దమ్ముందా అన్నారు. జ్ఞానం, శీలం ఏకతా నా సిద్ధాంతం. ఎంగిలి మెతుకులకు ఆశపడను. ఎన్నిమార్లు అడ్డుకున్నా, ఎన్ని కేసులు పెట్టినా చివరి రక్తపు బొట్టు వరకు హిందూ ధర్మం కోసమే నిలబడుతా, కలబడుతా.....నవ్వుతూ గొంతు కోసే నైజం హరీష్‌ది. స్థానిక నాయకులకు కాంట్రాక్ట్‌లిస్తే కమీషన్‌లు ఇచ్చామని బదనాం చేస్తారని పోలోమి లాంటి బడా కాంట్రాక్టర్‌లకు కాంట్రాక్టులిస్తూ సిద్దిపేటనే నమ్ముకున్న చిన్నచిన్న కాంట్రాక్టర్ల



పొట్ట కొడుతున్నాడన్నారు. దేశాన్ని విచ్ఛిన్నం చేసే ఉగ్రవాదుల కంటే ఉన్మాదులే ఈ సిద్దిపేట బిఆర్ఎస్ నేతలన్నారు. బలమైన నాయకుడివే అయితే నీ ముఖానికి అంత చరిష్మే ఉంటే డబ్బు రాజకీయాలు బంజేయ్... బెదిరింపులు మానేయాలన్నారు. రెవెన్యూ శాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా మొదలైన ఉద్యోగి నేడు డిప్యూటీ తహసీల్దార్‌గా, ఎస్ఐగా ఉద్యోగాన్ని మొదలు పెట్టిన వ్యక్తి నేడు ఏసిపిగా ఇక్కడే కొనసాగుతున్నారంటే వారి వెనుక ఎవరున్నారో అందరికీ తెలుసని, త్వరలోనే ఆధారాలతో సహా బయటపెడుతానన్నారు. మహిళల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం కేవలం ఒక్క రూపాయికే సానిటరీ ప్యాడ్స్ పంపిణీ చేస్తే ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు ఫోజులు కొడుతావా.... చెప్పడానికి అసలు సిగ్గుందా... ? అన్నారు. గృహ నిర్మాణాల కోసం 3350 ఇండ్లకు గాను ఒక్కో ఇంటికి రూ. 1.50 లక్షలు కేంద్రం ఇస్తే, డబుల్ బెడ్‌రూమ్‌లను కట్టి కేసీఆర్ నగర్ అని పేరు పెట్టుకుంటావా...? సిద్దిపేటకు వచ్చిన కేంద్ర నిధులపై దమ్ముంటే శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. అడ్డగోలు అవినీతి సొమ్మును జీతాల రూపంలో నిరుద్యోగులకు ఇస్తూ ప్రైవేటు సైన్యాన్ని తయారు చేస్తూ వారి భవిష్యత్తును నాశనం చేస్తున్న నీ భరతం పడతా. మిషన్ భగీరథే సిద్దిపేటకు మోడల్ అయితే ఇక్కడ బాలవికాస కేంద్రాలెందుకు...? కమీషన్‌ల కోసం కాదా....!!! వేయిపడకల ఆసుపత్రి అంటూ ఫోజులు కొడుతున్న మీరు కనీసం న్యూరో సర్జన్‌ను కూడా నియమించలేని పరిస్థితి. కరోనా ముమ్మాటికీ రానే రాదు, వచ్చినా పారాసిటమాల్‌తో పోయేది.... అన్న కేసీఆర్ కరోనా వచ్చినపుడు ఏడపన్నడు... ఆనాడే పారాసిటమాల్ వేసుకుంటే రాష్ట్రానికి పట్టిన దరిద్రం పోయేదన్నారు. ఈ విలేకర్ల సమావేశంలో బాసంగారి వెంకట్, పత్రి శ్రీనివాస్, తొడుపునూరి వెంకటేశం, యాదగిరి, రాంచంద్రం, ఆకారం రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాలకు

# ఆకర్షితులై భారీ చేరికలు



కొండాపూర్, నవంబర్ 11, మనం న్యూస్ః కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలకు ఆకర్షితులై భారీగా పార్టీలోకి చేరుతున్నారు. శనివారం కొండాపూర్ మండలం మందాపూర్ గ్రామానికి చెందిన యువకులు గ్రామ కాంగ్రెస్ నాయకులు నీలి సంగమేశ్వర్ ఆధ్వర్యంలో డిసిసి అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో సంగారెడ్డి నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీ పథకలు సోనియాగాంధీ అమలు చేస్తారన్నారు. అలాగే ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. మహిళలకు రూ. 2500 ప్రతి నెల పింఛన్, గ్యాస్ రూ. 500లకే అందిస్తామన్నారు. జగ్గారెడ్డి గెలుపు కోసం కార్యకర్తలు మరో 20 రోజులు కష్టపడితే ఫలితం అభివృద్ధి రూపంలో వస్తుందన్నారు. ఇతర పార్టీల నాయకుల మాటలను తిప్పికొట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వై. ప్రభు, కొండాపూర్ ఎంపిపి మనోజ్‌రెడ్డి, ఎంపిటిసిలు నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చింత ప్రభాకర్‌తోనే అభివృద్ధి సాధ్యం

### -పేట శ్రీనివాస్



సదాశివపేట, నవంబర్ 11, మనం న్యూస్ః సంగారెడ్డి ని యోజ కవర్గ అభివృద్ధి బిఆర్ఎస్ అభ్యర్థి చింత ప్రభాకర్‌తోనే సాధ్యమ వుతుందని సదాశివపేట మండల మాజీ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ అన్నారు. శనివారం పట్టణంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాటాల్డుతూ సంగా రెడ్డి నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి చింత ప్రభాకర్ నిరంతరం ప్రజలకు అందు బాటులో ఉండి ప్రజాసేవ చేయడమే కాకుండా ప్రజల అవసరాలను కూడా తీర్చే వ్యక్తిగా ప్రజా నాయకుడిగా పేరుపొందారన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ అధిక సీట్లు సాధించి హ్యాట్రిక్ విజయంతో ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమన్నారు. కావున సంగారెడ్డిలో చింతాప్రభాకర్ సుభారీ మెజార్టీతో గెలిపించుకొని సంగారెడ్డి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందామన్నారు.

# శ్రీవాణి టెక్నో స్కూల్‌లో ముందస్తు బాలల దినోత్సవం

## అలరించిన చిన్నారుల వేషధారణ

సిద్దిపేట, నవంబర్ 11, మనం న్యూస్ ప్రతినిధిః బాలల దినోత్సవం పురస్కరిం చుకొని స్థానిక శ్రీవాణి టెక్నో స్కూల్‌లో ముందస్తు బాలల దినత్సోవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులు జాతీయ నాయకులైన నెహ్రూ, భగత్‌సింగ్, అల్లూరి సీతారామరాజు, ఝాన్సీ లక్ష్మీభాయి వంటి వారి వేషధారణలో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాం డెంట్ మాట్లాడుతూ దేశానికి మొదటి ప్రధానమంత్రి అయిన జవహర్‌లాల్







నెహ్రూ జన్మదిన వేడుకలను బాలల దినోత్సవం జరుపుకుంటామని, ప్రతి సంతవ్సరం పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎంత ఎత్తుకు ఎదిగినా పాఠశాల స్థాయిలోని జ్ఞాపకాలు మధువలేమని, మంచి అలవాట్లు చిన్నతనం నుండే అలవాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కృపాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.











# అభివృద్ధి నేత వెంటే మేమంతా




సిద్దిపేట, నవంబర్ 11, మనం న్యూస్‌: పిలిస్తే పలికే నాయకుడు, ఆపదంటే చాలు తానున్నానంటూ భరోసానిచ్చే ఆత్మీయ నేత, సిద్దిపేట అభివృద్ధి ప్రదాత హరీష్‌రావు వెంటే మేముంటామంటూ గులాబీదండు నినదిస్తుంది. తొమ్మిదేళ్లలో సిద్దిపేటలో జరిగిన అభివృద్ధే తమ అంకితభావానికి, అభివృద్ధికి నిదర్శనమని ఎన్నికలప్పుడు ఓట్ల కోసం వచ్చే ప్రతిపక్షాలకు ఈసారి కూడా డిపాజిట్లు గల్లంతేనన్నారు. సిద్దిపేట పట్టణంలో కొనసాగుతున్న ఇంటింటి ప్రచారంలో భాగంగా పట్టణంలోని 11, 12, 3వ వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు మున్సిపల్ మాజీ ఛైర్మన్ కడవేర్గు రాజనర్సు. వైస్ ఛైర్మన్ జంగిటి కనకరాజు, పట్టణ పార్టీ అధ్యక్షులు కొండం సంపత్‌రెడ్డి, కౌన్సిలర్లు దాసరి భాగ్యలక్ష్మి శ్రీనివాస్, రేఖ శ్రీనివాస్, వంగ రేణుక తిరుమల్‌రెడ్డిల ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం జోరుగా సాగింది. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్తూ అభివృద్ధి నేత వెంటే మరోసారి తామున్నామంటూ ప్రజలు చెప్తున్నారని, ఇక్కడ రాబోయే ఎన్నికల్లో మెజార్టీ ఎంతన్నదే ప్రజలంతా చూస్తున్నారన్నారు.

## -సిద్దిపేట రూరల్‌లో...



ప్రజలకు అన్ని వేళలా ముందుండి నడిపించే నాయకుడు హరీష్‌రావు అని సుడా ఛైర్మన్ మారెడ్డి రవిందర్‌రెడ్డి అన్నారు. సిద్దిపేట రూరల్ మండలం పుల్లూరు, బండచెర్లపల్లి, చిన్నగుండవెల్లి గ్రామాల్లో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందాయని, ఎవరికైనా రానట్లయితే అందిస్తామని భరోసానిచ్చారు. కాలువలు చూస్తామని కలలో కూడా అనుకోలేదని, కానీ నేడు కాలువలు వచ్చి పంటలన్నీ సస్యశ్యామలం అయ్యాయన్నారు. అత్యంత ప్రాచీనమైన పుల్లూరుబండ లక్ష్మీనరసింహ స్వామి ఆలయాన్ని రూ.2 కోట్లతో అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఎన్నికలప్పుడు ఆగమవ్వద్దని, మోసపోవద్దని హితవు పలికారు. ఏ సమయమైనా, ఏ కష్టమొచ్చినా స్పందించే నాయకుడు హరీష్‌రావు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు నరేష్, వీణా దశరథం, రఘోత్తంరెడ్డి, జెడ్పీటిసి శ్రీహరి గౌడ్, ఎంపిపి గన్నమేని శ్రీదేవి రామచంద్రం, వైస్ ఎంపిపి శేరుపల్లి యాదయ్య, మాజీ జెడ్పీటిసి తుపాకుల బాల్‌రంగం, మండల అధ్యక్షులు ఎర్ర యాదయ్య, ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## -చిన్నకోడూరులో...


బిఆర్‌ఎస్ పార్టీ ఇంటింటి ప్రచారంలో భాగంగా వితలాపూర్, రంగాయపల్లి గ్రామాల్లో గులాబీ గుబాలించింది. ప్రజా సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరిస్తూ హరీష్‌రావుకు 1 లక్ష 50 వేల మెజార్టీ



అందించాలని జెడ్పి ఛైర్మన్ రోజారాధాకృష్ణశర్మ, ఎంపిపి మాణిక్యరెడ్డిలు ఓటర్లను అభ్యర్థించారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని అభివృద్ధి తెలంగాణలో జరిగిందని, కళ్ల ముందున్న అభివృద్ధిని చూసి ఓటేయాలన్నారు. రైతులు గోసపడొద్దని కలలో కూడా సాధ్యం కాదనుకున్న రంగనాయక సాగర్‌ను ఈ ప్రాంతంలో నిర్మించి బీడు భూములను సస్యశ్యామలం చేసిన ఘనత బిఆర్‌ఎస్ పార్టీదన్నారు. మా ఓట్లన్నీ అభివృద్ధి నాయకుడు హరీష్‌రావుకే అంటూ రంగాయపల్లి గ్రామం మొత్తం ఏకగ్రీవ తీర్మానం చేసి తీర్మాన పత్రాన్ని జెడ్పీటిసి, ఎంపిపిలకు అందించారు. ఈ కార్యక్రమంలో మండల



అధ్యక్షుడు కాముని శ్రీనివాస్, ఏఎంసి ఛైర్మన్ కొండం వనిత రవిం దర్‌రెడ్డి, వైస్ ఎంపిపి కీసరి పాపయ్య, సొసైటీ ఛైర్మన్‌లు సదానందం, కనక రాజు, సర్పంచ్‌లు నవీన్, శ్రీనివాస్, ఎంపి టిసి సునీత సాగర్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మం డల అధ్యక్షుడు ఉమేష్, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు ఇట్టబోయిన శ్రీనివాస్, హరీషన్న జనవాణి అధ్యక్షుడు బొస్సె ప్రభాకర్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు విజయ వినయ్‌రెడ్డి, లింగం, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



## -నంగునూరులో...

సిద్దిపేట బిఆర్‌ఎస్ అభ్యర్థి హరీష్‌రావుకు లక్షన్నర మెజార్టీయే లక్ష్యంగా నంగునూరు మండల పరిధి ఖానాపూర్, నాగరాజుపల్లి గ్రామాల్లో శనివారం మాజీ ఎంపిపి జాప శ్రీకాంత్‌రెడ్డి, ఆయిల్ ఫామ్ వెల్ఫేర్ సొసైటీ ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డి, మాజీ ఏఎంసి ఛైర్మన్ రాగుల సారయ్య, పిఎసిఎస్ ఛైర్మన్‌లు కోల రమేష్ గౌడ్, ఎల్లంకి మహిపాల్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు అనగోని




లింగం గౌడ్, సీనియర్‌నాయకులు దువ్వ మల్లయ్య, కోమండ్ల రామచంద్రారెడ్డి, వేముల వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసారి హరీష్‌రావును లక్షన్నర పై చిలుకు మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి ఒక్కరు కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీలో భాగం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బద్దిపడగ కిష్టారెడ్డి, సంగు పురేందర్, కరెడ్ల లక్ష్మారెడ్డి, నిమ్మ శ్రీనివాస్‌రెడ్డి, టీఆర్‌ఎస్‌వి నాయకులు శ్రీకాంత్ యాదవ్, గోవిందారం రవి, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.








# బెదిరింపులకు బీజేపి కార్యకర్తలు భయపడరు



మొదటి పేజీ తరువాయి..

తెలంగాణ రాష్ట్రం సిద్ధిస్తే నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు వస్తాయనుకున్నారు కానీ కేసీఆర్ కుటుంబంలోనే ఉద్యోగాలొచ్చాయన్నారు. బీజేపికి ఓటేస్తే పెన్షన్‌లు, డబుల్ బెడ్‌రూమ్‌లు రావని బిఆర్ఎస్ నాయకులు ప్రజలను బెదిరిస్తున్నారని, వారెన్ని బెదిరింపులకు పాల్పడినా బెదిరేందుకు ప్రజలు సిద్ధంగా లేరన్నారు. పెద్దగుండవెల్లి గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్‌లను తమ ఇష్టమైన వారికి బిఆర్ఎస్ నాయకులు పంపిణీ చేస్తున్నారని, ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత అర్హులైన వారికే డబుల్ బెడ్‌రూమ్‌లు అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. వృద్ధులకు, వికలాంగులకు కొత్త పెన్షన్‌లు రావాలంటే రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ ఓడిపోతేనే సాధ్యమన్నారు. గెలిచినప్పటి నుండి అనునిత్యం ప్రజల మధ్యనే ఉన్నానని, ఎన్నికలు వచ్చినపుడు మాత్రమే వచ్చి మాయమాటలు చెప్పే వ్యక్తిని కానన్నారు. క్వాటర్ సీసాలు కావాలంటే బిఆర్ఎస్‌కు ఓటేయాలని, అభివృద్ధి, పేద ప్రజల సంక్షేమం కావాలంటే బీజేపికి ఓటేయాలన్నారు. గ్రామాల్లో ఏ ఒక్కరికి కూడా దళితబంధు రాలేదని, దళితబంధు పేరుతో కేసీఆర్ దళితులను మోసం చేశాడన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో 17 శాతం ఉన్న మాదిగ సోదరులకు ఏ ఒక్కరికి కూడా మంత్రి పదవి ఇవ్వలేదని, దీన్నిబట్టే బిఆర్ఎస్ పార్టీ దళిత వ్యతిరేక పార్టీ అని అర్థమవుతుందన్నారు. ధర్మారం నుండి దుంపలపల్లి మీదుగా బల్వంతాపూర్ వరకు నేను గెలిచాకే రూ. 4 కోట్ల కేంద్ర నిధులతో రోడ్డును మంజూరు చేయించానన్నారు. గెలిచిన మూడేండ్లలోనే దుబ్బాకకు నూతన బస్టాండ్‌ను, వంద పడకల ఆసుపత్రిని, నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్‌లను పేద ప్రజలకు పంపిణీ చేశానని, మరొక్కమారు గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. గత ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కుల సంఘాలకు ప్రొసీడింగ్‌ల పేరుతో మాయమాటలు చెప్పారని, కానీ నేటి వరకు ఏ ఒక్క కులసంఘానికి కూడా నిధులు రాలేవన్నారు. నేడు మరోమారు అదే డ్రామాకు తెర లేపుతున్నారని, వారి మాయమాటలు నమ్మి మోసపోవ ద్దన్నారు. గ్రామాల్లో ఉన్న బీజేపి లీడర్లను ఎత్తుకుపోయి ఓట్లు వేయించుకుంటామని బిఆర్ఎస్ నాయకులు బెదిరిస్తున్నారని, పది మందిని ఎత్తుకుపోయినా, వంద కేసులు పెట్టినా దుబ్బాకలో బీజేపి గెలుపును ఎవరూ ఆపలేరన్నారు. ఎవరెన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా దుబ్బాక ప్రజలు బీజేపి వైపే ఉన్నారని, ఈ ఎన్నికల్లో కమలం గుర్తుపై ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంబటి బాలేష్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు అంబటి శివప్రసాద్ గౌడ్, ఎంపిటిసి పరికి రవి గౌడ్, బూత్ అధ్యక్షులు మల్లారెడ్డి, సంతోష్‌రెడ్డి, కనకయ్య, శక్తి కేంద్రం ఇంచార్జ్ నిమ్మ సంజీవరెడ్డి, బీజేపి నాయకులు తదితరులు పాల్గొన్నారు. దుబ్బాక మండలం గంభీర్‌పూర్‌కు చెందిన బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు రఘునందన్‌రావు ఆధ్వర్యంలో పార్టీలో చేరారు.

**–దౌల్తాబాద్‌లో....**

దౌల్తాబాద్ మండల పరిధిలోని పోసాన్‌పల్లితోపాటు వివిధ గ్రామాల్లో బీజేపి నాయకులు బీజేపి అభ్యర్థి రఘునందన్‌రావుకు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించి రెండున్నరేళ్లలో చేసిన అభివృద్ధితోపాటు, భవిష్యత్తులో చేయనున్న పనులను, కేంద్రంలోని మోదీ సర్కార్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ప్రజా సమస్యల కోసం ప్రశ్నించే గొంతుక రఘునందన్‌రావు అని, ఈసారి ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించి దుబ్బాకను అభివృద్ధి పథంలో నడిపించుకునేందుకు ప్రతి ఒక్కరు తమ ఓటును కమలం పువ్వు గుర్తుకు ఓటేసి రఘునందన్‌రావును గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుధారెడ్డి, మండల ఉపాధ్యక్షులు స్వామి, సర్పంచ్, సురేందర్‌రెడ్డి, కుమ్మరి నర్సింలు, సత్యనారాయణ గౌడ్, ముత్యాల శ్రీనివాస్, లక్ష్మణ్, స్వామి, గణేష్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

**–మిరుదొడ్డిలో...**

సిద్దిపేట ఒక కన్ను, దుబ్బాక ఒక కన్ను అని చెప్పిన మంత్రి హరీష్ దుబ్బాకపై సవతి తల్లి ప్రేమ ఎందుకు చూపిస్తున్నారని దుబ్బాక బీజేపి అభ్యర్థి రఘునందన్‌రావు మండిపడ్డారు. శనివారం మిరుదొడ్డి మండల పరిధిలోని ధర్మారం, ఆరెపల్లి, లక్ష్మీనగరం గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయకుండా తూతూ మంత్రంగా అమలు చేస్తూ ప్రజలను మభ్యపెట్టేందుకు మళ్లీ ప్రజల్లోకి వచ్చిందన్నారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, దళితులకు మూడెకరాల భూమి, ఇండ్లు లేని వారికి డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఎక్కడ కూడా పూర్తిగా ఇవ్వలేదన్నారు. గత ఎన్నికల్లో రైతు రుణమాఫీ చేస్తానని చెప్పిన కేసీఆర్ మళ్లీ ఎన్నికలు రాగానే గుర్తుకు వచ్చి రుణమాఫీ మొదలుపెట్టాడన్నారు. తాను గెలిచిన మూడేళ్లలో నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులు చేసి మళ్లీ మీ ముందుకు రావడం జరిగిందని, తనను ఆశీర్వదించి గెలిపించినట్లయితే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, దుబ్బాక నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు. బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి గత తొమ్మిదేండ్లలో దుబ్బాక నియోజకవర్గాన్ని ఏ మేరకు అభివృద్ధి చేశాడో ప్రజలకు తెలియజేయాలన్నారు. గ్రామాల కోసం కేంద్రం నిధులు మంజూరు చేయడంతోనే గ్రామాల్లో నూతన ఒరవడి నెలకొందన్నారు. కేంద్రం అమలు చేసిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని చెప్పుకోవడం సరికాదన్నారు. అంతకుముందు మహిళలు మంగళహారతులతో రఘునందన్‌రావుకు ఆయా గ్రామాల్లో ఘన స్వాగతం పలికారు. లక్ష్మీనగర్ గ్రామంలో గ్రామ కమిటీ ఆధ్వర్యంలో రఘునందన్‌రావును గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దేవరాజు, బీజేపి నాయకులు బాల్‌రెడ్డి, రవి, నవీన్, వెంకటేష్, ఆరెపల్లి తిరుపతి, పబ్బతి సురేష్, భాస్కర్, మహిపాల్, నవీన్, ప్రణయ్, అమర్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

**–రాయపోల్‌లో...**

దుబ్బాక అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా దుబ్బాక బీజేపి అభ్యర్థి రఘునందన్‌రావు శనివారం సాయంత్రం రాయపోల్ మండల పరిధిలోని ఆరెపల్లి ఎస్.జే. లింగారెడ్డిపల్లి, కొత్తపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారంన ఇర్వహించారు. ఆయనకు మహిళలు



మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈసారి ఎన్నికల్లో బిఆర్ఎస్ దిమ్మ తిరిగిలా కమలం పువ్వు గుర్తుకు ఓటేసి తనను భారీ మెజార్టీతో



గెలిపించాలని కోరారు. రాష్ట్రం ఏర్పాటై ఇన్నేళ్లయినా యువతకు ఉద్యోగాలను ఇవ్వడంలో బిఆర్ఎస్ ఫెయిల్ అయిందన్నారు. కేసీఆర్‌కు మద్యంపై ఉన్న ధ్యాస యువతకు ఉద్యోగాలు ఇవ్వడంలో లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డికి పబ్బులపై ఉన్న ధ్యాస ప్రజలపై లేదన్నారు. ఇలా బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు తప్ప వారి సంపాదనే ముఖ్యమని విమర్శించారు. బీజేపి అధికారంలోకి వస్తే రాబోయే ప్రభుత్వంలో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామన్నారు. ప్రజల ఆశీస్సులతో తెలంగాణకు బిసి అభ్యర్థి ముఖ్యమంత్రిగా ఉంటాడన్నారు. ఈసారి ప్రజలు మరోసారి ఆశీర్వదించి పూర్తి అధికారమిస్తే సిద్దిపేట, గజ్వేల్ తరహాలో దుబ్బాకను అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వెంకట్ గౌడ్, మంకిడి స్వామి, రాజిరెడ్డి, భూపాల్, లక్ష్మీనారాయణ, రవిందర్, ఆంజనేయులు, లింగం, కిషన్, రాజగౌడ్, నర్సింలు, నర్సయ్య, స్వామి తదితరులు పాల్గొన్నారు.









